క్లుప్తంగా

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం



పాన్‌గల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వెంకటయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 18 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో పార్టీ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించి ఆయా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. సమావేశంలో నాయకులు జంబులయ్య, కృష్ణయ్య, భీమయ్య, భగత్, భాస్కర్, రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



మదనాపురం: మదనాపురం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు భవాని ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్‌లో జ్వరం లక్షణాలు గల విద్యార్థుల గుర్తించి రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షకాల వ్యాధులు ప్రబలుతాయని అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో వసతి గృహసంక్షేమ అధికారి ఒ. బెనర్జి, హెల్త్ అసిస్టెంట్ సురేష్, గ్రేస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలి



వనపర్తి రూరల్: స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఆదరించి పార్టీ అభ్యర్థుల గెలిపించాలని జిల్లా స్థానికల సంస్థల ఎన్నికల కన్వీనర్ మెంటెపల్లి పురుషోత్తంరెడ్డి కోరారు. మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దగూడెంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సందా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని పర్వతాపురం గ్రామంలో మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడు, మండల ఎన్నికల కన్వీనర్ సత్యనారాయణ నిర్వహించారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, నాయకులు మాదవ రెడ్డి, జానకిరాములు, శివ, రాములు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రాజేష్



వనపర్తిటౌన్: హైదరాబాద్‌లో సోమవారం జరిగిన బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా గుండ్లపల్లి రాజేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శివలను నియమించారు. ఈ మేరకు వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మాట్లాడుతూ.. రాష్ట్ర కార్యవర్గం తమపై ఉంచిన నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తామని, బహుజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ విద్యావిధానం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

పాన్‌గల్: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం స్వాధీనం చేసుకొని ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు. హెచ్‌సీ తెలిపిన వివరాల ప్రకారం.. చింతకుంట గ్రామానికి చెందినరాములు ఎలాంటి అనుమతి లేకుండా చింతకుంట గ్రామ శివారు నుంచి మల్లాయిపల్లి గ్రామం వైపు వెళ్తుండగా బీట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కేబీ.మల్లేష్ ట్రాక్టర్‌ను ఆపి అనుమతి పత్రాలు అడుగగా, ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు. కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

ముఖ గుర్తింపుతో పింఛన్లు

- ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల ఫొటోల సేకరణ
- వృద్ధులకు తొలగనున్న బయోమెట్రిక్ సమస్యలు
- పంపిణీ త్వరగా పూర్తవడంతో లబ్ధిదారుల సంతోషం



పాన్‌గల్‌లో మహిళ ఫొటో తీస్తున్న బీపీఎం

పాన్‌గల్: సామాజిక పింఛన్ల పంపిణీలో అక్కడక్కడ జరుగుతున్న అక్రమాల నిరోధానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. గతంలో వేలిముద్రల సాయంతో ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టం (ఏఈపీఎస్) ద్వారా పింఛన్లను అందించేవారు. ఈ స్థానంలో ముఖ గుర్తింపు విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. దీనికోసం సెర్ప్ కొత్త యాప్‌ను రూపొందించారు. వేళ్ల మడతల కారణంగా బయోమెట్రిక్ స్కానర్‌తో వృద్ధులు ఇబ్బందులు ఏర్పడి, సకాలంలో పింఛన్లు పొందలేకపోతున్నారు. పంపిణీలో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం కొత్త నిర్ణయాన్ని తీసుకుంది. మండలంలోని తపాలా కార్యాలయాల ద్వారా ఈనెల నుంచి గ్రామాల్లో ముఖ గుర్తింపు ద్వారా పింఛన్ల పంపిణీకి కార్యాచరణ ప్రారంభించింది.

యాప్‌లో ఫొటోల సేకరణ

గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) ఆధారిత పింఛన్ పంపిణీ కోసం ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పన చేశారు. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు పోస్టు మాస్టర్లు, బీపీఎంలకు మొబైల్ యాప్‌పై శిక్షణ ఇచ్చారు. వారు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని లబ్ధిదారుల పొటోలను ప్రతినెలా తీసుకొని ఆధార్‌లో ఉన్న ఫొటోతో సరిచూస్తారు. ఆ తర్వాత యాప్‌లో ఆప్‌లోడ్ చేస్తారు. రెండూ సరైనవే అయితే పింఛన్ మంజూరవుతుంది.

మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు

మండలం	జీపీలు	పింఛన్లు	ప్రతి నెల నగదు
పాన్‌గల్	28	6288	రూ.1,64,14,096
చిన్నంబావి	17	3790	రూ.96,67,104
వీపనగండ్ల	14	3608	రూ.92,31,364

బోగస్‌లకు చెక్ పడినట్లే..

ముఖ గుర్తింపు విధానం అమల్లోకి రావడంతో బోగస్ పింఛన్ల లెక్క తేలుతోంది. మండలంలో వెయ్యి వరకు వేలిముద్రలు పడక పోవడంతో కార్యదర్శులు వారి వేలిముద్రలతో పింఛన్లు డ్రా చేసి పంపిణీ చేస్తున్నారు. ఇలాంటి వారిలో బోగస్‌లు ఎవరైనా ఉంటే వెంటనే తెలుస్తుంది. పింఛన్‌దారులు మరణించిన తర్వాత సైతం రెండు మూడు నెలల వరకు మంజూరవుతున్నాయి. ఈ విధానంతో లబ్ధిదారులు బతికి ఉంటేనే పింఛన్లు చెల్లిస్తారు.

అదనపు గ్రామాలతో బీపీఎంలు ఇబ్బందులు..

ప్రస్తుతం ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేసే విధానానికి మండలంలో ఐదుగురు బీపీఎంలు ఉన్నారు. వారికి ఒక్కొక్క బీపీఎంకు అదనపు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. అదనపు గ్రామాల బాధ్యతలతో పనిభారం పెరిగిందని వాపోతున్నారు. అదనపు గ్రామాల బాధ్యతల నుంచి తప్పించి పని ఒత్తిడిని తగ్గించాలని బీపీఎంలు కోరుతున్నారు.

వేలిముద్రల ఇబ్బందులు తొలగాయి



గతంలో పింఛన్ల పంపిణీకి ఎన్నో ఇబ్బందులు ప డుతుండేవాళ్లం. వేలిముద్రలు సక్రమంగా పడక పోతే కార్యదర్శుల ద్వారా పంపిణీ చేయించేవారు, ప్రస్తుతం ముఖ గుర్తింపు ద్వారా అందిస్తుండటంతో పంపిణీ త్వరగా జరుగుతుంది. వేచి చూడకుండా త్వరగా పంపిణీ జరుగుతోంది. మా తండాలో గతంలో పంపిణీ రెండు, మూడు రోజుల సమయం పట్టేది, ప్రస్తుత విధానంతో కేవలం గంటల సమయాల్లోనే తండా మొత్తం పంపిణీని పూర్తవుతోంది.

– మూడావత్ కేస్లీ, కిష్టాపూర్‌తండా, పాన్‌గల్

పడిగాపులు పడే పనిలేదు



గతంలో వేలి ముద్రల ద్వారా జరిగే పింఛన్ల పంపిణీతో రోజుల తరబడి పడిగాపులు పడేవారం, ప్రస్తుతం ముఖ గుర్తింపుతో అందిస్తున్న విధానంతో వేచి చూసే దోరణి లేకుండా తక్కువ సమయంలోనే పంపిణీ జరుగుతుంది. ఈ విధానంతో పంపిణీ త్వరగా జరుగుతుండటంతో ఇబ్బందులు తొలిగినవి, గతంలో పింఛన్ పొందాలంటే పనులు వదులుకొని వాటి కోసం ఎదురుచూడాల్సి వచ్చేది, ప్రస్తుత విధానంతో ఆ ఇబ్బందులు తొలగినవి.

– ఉదత వెంకటమ్మ, సంగినేనిపల్లి

పకడ్బందీగా అమలు చేస్తాం..



పింఛన్‌దారులకు ఇబ్బందులు లేకుండా ప్రభు త్వం నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖగుర్తింపు విధానంలో పింఛన్ల పంపిణీ మండలంలో కొనసాగుతోంది. వేలిముద్రలు రాని వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ పొందవచ్చు. ముఖ గుర్తింపు కానీ లబ్ధిదారులు ఉంటే వారి వివరాలను నమోదు చేసుకొని అలాంటి వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేస్తాం.

– గోవింద్‌రావు, ఎంపీడీఓ, పాన్‌గల్

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ గోవింద్‌రావు

పాన్‌గల్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ గోవింద్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం చట్టారీత్యా నేరమని, వాటిని చేయడంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. చదువుతోనే మార్పు వస్తుందన్నారు. సమావేశంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీన్‌బేగం, ఆయుస్మాన్ మందిర్ వైద్యులు మైథిలీ, ఉపాధ్యాయ బృందం, బాలికలు పాల్గొన్నారు.

పోస్టులను రద్దు చేయకుండా బదిలీ చేయాలి



డీఈఓ అబ్దుల్ ఘనీకి వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

వనపర్తిటౌన్: కొన్ని పాఠశాలల్లో ఉన్న పోస్టులను రద్దు చేయకుండా అవసరమైన పాఠశాలకు బదిలీ చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రవి ప్రసాద్‌గౌడ్, డీటీఎఫ్ అధ్యక్షుడు బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు డీఈఓ అబ్దుల్ ఘనీకి వినతి పత్రం అందజేశారు. పదోన్నతులలో నిబంధనలు పాటించాలని, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్, పీఎస్ హెచ్‌ఎంలకు ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతుల ప్రక్రియలో మార్గదర్శకాలు అమలు చేయాలని కోరారు. కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ ప్రొసిడింగ్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య, డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కె. యోసేపు, మద్దిలేటి, చంద్రశేఖర్, హమీద్, బి.వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, మురళి, డి.రాము పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రభుత్వం విఫలం



కొంకన్‌వానిపల్లెలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాని వారితో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

అమరచింత: నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐవైఎఫ్ఐ, సీపీఐ నాయకులు ఆరోపించారు. మండలంలోని కొంకన్‌వానిపల్లెలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాని పేదల ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నర్వ లక్ష్మి, దేవరిపల్లి జయమ్మ, లక్ష్మి, మహేశ్వరి, కుర్వ రాములమ్మ నివాసముంటున్న ఇళ్లను సందర్శించి వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయలేక పోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, వెంకట్ రెడ్డి, అంకెరాజు ఉన్నారు.

తాగునీటి ఇబ్బందులు తీర్చండి



నిరసన వ్యక్తం చేస్తున్న సంజీవ్‌నగర్ ప్రజలు

ఆత్మకూర్: మున్సిపాలిటీలోని 9వ వార్డులోని సంజీవ్‌నగర్ కాలనీలో తాగునీటి ఎద్దడితో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం సంజీవనగర్ కాలనీ వాసులు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. వారానికి ఒక్కసారి నీళ్లను కులాయిల ద్వారా వదులుతుండడంతో చాలా దూరంనుంచి నీళ్లను తీసుకురావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు సద్దల వెంకట్రాములు, బాలకృష్ణ, గాండ్లరఘు, కాజీ, రాజశేఖర్, కొండన్న, రఘు, సురేష్, నర్సింహ ఉన్నారు.

కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

వనపర్తి రూరల్: కాళేశ్వరం నిజాలు ప్రజల ముందుకు పేరిట మంగళవారం మాజీ మంత్రి తన్నీర్ హరీష్‌రావు హైదరాబాద్ నుంచి పవర్ పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని రాజపేట శివారులోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ శ్రేణులకు వీక్షించారు.

కుక్కల భయం ఉండనివ్వం

వనపర్తిటౌన్: జిల్లా కేంద్రంలో వీధి కుక్కల వీరంగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వార్డుల వారీగా మున్సిపల్ పరిధిలోని 33వార్డుల్లో తిరిగి కుక్కలను పట్టుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని 01,19,33,14,27, 29,06,23,08,27,02వ, వార్డుల్లో 100 రోజుల కార్యాచరణ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, డీఎంసీ బాలరాజు, సూపర్‌వైజర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టినబిడ్డకు తల్లిపాలు అమృతం



వనపర్తి రూరల్: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీ రంగాపురం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో–3లో టీచరు మంజులరాణి ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టత గురించి బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు తాగించాలని, ముర్రుపాలు తాగడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. డబ్బాపాలు తాగడం వల్ల అనారోగ్యానికి గురవుతారని, పిల్లల ఆరోగ్యకరమైన జీవితం కోసం తల్లిపాలే శ్రేష్టమని అన్నారు. వారు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ఆమె వారికి వివరించారు. కార్యక్రమంలో గర్భిణులు పాల్గొన్నారు.

అమరచింత: పుట్టిన బిడ్డకు తల్లిపాలను అందించడంతో బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని తల్లిపాలు బిడ్డకు దివ్యామృతమని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మండల కేంద్రంతో పాటు కొంకన్వాని పల్లె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



వనపర్తి రూరల్: ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను కార్మికులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మండ్ల రాజు పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు హనీఫ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్(సీఐటీయు) అనుబంధం జిల్లా కమిటీ సమావేశం నిరవహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సూర్యవంశం రాము, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, ఆఫ్జర్ పాష, నాగన్న, జిల్లా సమయ కార్యదర్శి దాస్, గోపాల్,రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర బుధవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సునిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

గిరిజన హక్కులపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న జడ్జి రజని

కొత్తకోట రూరల్: గిరిజనుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వనపర్తి సీనియర్ సివిల్ జడ్జి వి.రజని అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని ముందరితండాలో, జంగమాయపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గిరిజన హక్కుల పరిరక్షణ, అమలు పథకం 2015 గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాలు గురించి 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిషేధానికి అందరూ సహకరించాలని కోరారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, న్యాయవాదులు నందిమల్ల త్రినాథ్, రాహుల్ రాథోడ్, పారా లీగల్ వలంటీర్లు అహ్మద్, రవీందర్, శివప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మంజులత, పంచాయతీ కార్యదర్శి సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల్లో చెట్లు నరికిన వారిపై చర్యలు



అటవీ భూముల్లో రైతులు ధ్వంసం చేసిన చెట్లను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

పాన్‌గల్: మండలంలోని కిష్టాపూర్‌తండా సమీపంలో అటవీ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరికిన గిరిజన రైతులపై చర్యలు తీసుకుంటామని ఫారెస్టు డిప్యూటీ రెంజ్ ఆఫీసర్ బాలకిష్టమ్మ అన్నారు. మంగళవారం కిష్టాపూర్‌తండా సమీపంలో అటవీ భూముల్లో నిలగిరి చెట్లను నరికి వాటిని ధ్వంసం చేసిన వాటిని సిబ్బందితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేనం.34, సర్వే నం.40లోని అటవీ భూములో పెరిగిన 150కి పైగా పెద్ద నిలగిరి చెట్లను గిరిజన రైతులు నరికి వాటిని ధ్వంసం చేశారన్నారు. పోడుభూముల పేరుతో గిరిజన రైతులు అటవీ భూముల్లో పెరిగిన చెట్లను ధ్వంసం చేయడం సరికాదన్నారు. చెట్లను నరికి ధ్వంసం చేసిన దాదాపుగా 13 మంది గిరిజన రైతుల పూర్తి వివరాలను సేకరించామని, ఆ వివరాలను జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ జహంగీర్, బాలకృష్ణ, స్వామి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల దినోత్సవం నిర్వహించాలి



మాట్లాడుతున్న ప్రవళిక



మాట్లాడుతున్న వైద్యాధికారి వంశీకృష్ణ

వనపర్తి రూరల్: 11న జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రవళిక ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ 11న ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల దగ్గర పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలు మింగించాలని వారికి సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాల్లో, పట్టణంలో నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొనాలని తెలిపారు. పల్లె దవాఖాన వైద్యులు సుధారాణి, హెల్త్ సూపర్‌వైజర్ లీలమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: సమాజం నుంచి నులిపురుగులను వెలివేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 11న జాతీయ డీ వార్మింగ్ డే సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను గూర్చి ఆయన వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు వైద్యులు రాజశేఖర్, ఆయేష్ వైద్యులు హేమవర్ధన్, శ్వేత, కరుణశ్రీ, బాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది దయమని, కాలమ్మ పాల్గొన్నారు.

అమరచింత: నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఆరోగ్య విషయాలు తెలుసుకుంటు వారికి సరైన వైద్య సేవలను అందించడంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ముందుండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఫయాజ్, మెడికల్ ఆఫీసర్ మానస అన్నారు. మండల కేంద్రంలోని డీఎంఆర్ఎం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ కోసం చేపట్టాల్సిన కార్య క్రమాలపై వివరించారు. సీహెచ్ఓ సురేష్, ఎంపీహెచ్ఈఓ విద్యాసాగర్, డాక్టర్ రూపశ్రీ, హెల్త్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి సహకరించండి



ఆత్మకూర్: ఆత్మకూర్ మార్కెట్‌యార్డు అభివృద్ధికి సహకరించాలని, మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని కమిషనర్ శశిధర్‌ను చైర్మన్ రహ్మతుల్లా కోరారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో కమిషనర్ శశిధర్, చైర్మన్ రహ్మతుల్లాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. పట్టణాభివృద్ధికి మంత్రి శ్రీహరి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బంగారు భాస్కర్, దామోదర్, నాగేష్, సాయిరాఘవ, అశోక్, మహేష్, దస్తగిరి, కరణ్ లాల్, మశ్చందర్‌గౌడ్, ఆర్మీ శివ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు



ఆత్మకూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శశిధర్

ఆత్మకూర్: పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో అధికారులు, కార్మికులతో కలిసి 100 రోజుల ప్రణాళికలో భాగంగా ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. తిప్డంపల్లి వైద్యాధికారి డాక్టర్ ఫయాజ్‌అహ్మద్ ఆధ్వర్యంలో 50 మందికి డెంగీ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్‌ఎడుకేటర్ సురేందర్‌గౌడ్, వార్డుల అధికారులు రూసీస్‌రెడ్డి, అనూష, మోహన్, కాశన్న, ముబ్బషీర్, అశోక్, మోహన్‌సాగర్, దయానంద్, శివన్న, మధుబాబు, ఆశన్న, మక్బుల్, అరుణ్‌కుమార్, షోయబ్, నరేందర్, సిబ్బంది ఉన్నారు.

ప్లాస్టిక్ వాడితే జరిమానా విధిస్తాం..

ప్లాస్టిక్ వినియోగం వల్ల అనర్థాలు జరుగుతాయని ప్లాస్టిక్ వాడకం, అమ్మకం మానుకోవాలని పురపాలిక కమిషనర్ చికినే శశిధర్ అన్నారు. దుకాణాల్లో ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా కిరాణషాపుల్లో 120 ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని రూ.3 వేలు జరిమానా విధించారు. ప్లాస్టిక్ వాడిన, అమ్మిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డుల అధికారులు, పురపాలిక సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ చేసిన కమిషనర్



ఎస్సీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ సైదయ్య

కొత్తకోట రూరల్: పట్టణ సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సైదయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కమిషనర్ స్టోర్ రూమ్, విద్యార్థుల నివాస గదులు, వంటగది, వసతి గృహ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వసతి గృహ సంక్షేమ అధికారికి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు వసతి గృహ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఎస్.సంతోష్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మట్టి గణపతులను పూజించాలి



వనపర్తి రూరల్: రాబోయే వినాయక చవితికి మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని వనపర్తి రూరల్ ఎస్ఐ జలేందర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని వినాయక విగ్రహాలను తయారు కేంద్రాలను మంగళవారం సందర్శించి విగ్రహాల తయారి దారులతో మాట్లాడారు. మట్టితో గణేష్ విగ్రహాలను తయారు చేసి పర్యావరణాని కాపాడాలని వారికి సూచించారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు.